# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి.వి. చిత్ర నంది బహుమతుల నిబంధనలు

# Andhra Pradesh State Nandi T.V. Film Awards Regulations

**సంగ్రహనామం – ప్రారంభం :**

1. ఈ నిబంధనలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి.వి చిత్రాల నంది బహుమతుల నిబంధనలుగా వ్యవహరించ వచ్చును.

**ఉద్దేశాలు :**

2. అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో మరియు సాంస్కృతిక, విద్యా విషయక, సామాజిక విషయాలను సుందరంగా ప్రతిబింబించే విధంగా తెలుగులో టి.వి. చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించడమే ఈ బహుమతుల ముఖ్య ఉద్దేశం.

**నిర్వచనం :**

3. ఈ నిబంధనలలో సందర్భంలో ఇతర విధంగా అవసరమైతేనే తప్ప.

ఎ) "అవార్డులు" అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి.వి. చిత్ర నంది బహుమతులు అని అర్థం.

బి) 'కార్పోరేషన్' అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టి.వి. మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ అని అర్థం.

సి) "ప్రభుత్వం" అంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అని అర్థం.

డి) "జ్యూరీ" అంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు నియమించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి.వి చిత్ర నంది బహుమతుల కమిటి అని అర్థం.

ఇ) "మేనేజింగ్ డైరెక్టర్" అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టి.వి. మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థకు సారథ్యం వహించే మేనేజింగ్ డైరెక్టరు అని అర్థం.

ఎఫ్) "నిర్మాత" అనే పదంలో ఒక వ్యక్తిగత నిర్మాత, ఒక ప్రొడక్షన్ కంపెనీ, ఒక ప్రభుత్వ శాఖ, లేదా ఒక ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రభుత్వ సంస్థ వంటి పదాలు చేరును.

జి) "తెలుగు చానల్" అంటే ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషలో ఉపగ్రహ ట్రాన్స్‌మిషన్ ద్వారా టి.వి. చిత్రాలను ప్రసారం చేయు చానల్.

**SHORT TITLE AND COMMENCEMENT :**

1. These regulations may be called the ANDHRA PRADESH STATE NANDI FILM AWARDS REGULATIONS.

**AIMS :**

2. The aim of awards is to encourage the production of T.V. Films in Telugu language with high technical excellence and aesthetic values bearing cultural, educational, and social relevance.

**DEFINITION :**

3. In these regulations, unless the context otherwise requires :

(a) "Awards" means Andhra Pradesh State Nandi T.V. Film Awards.

(b) "Corporation" means Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited.

(c) "Government" means Government of Andhra Pradesh.

(d) "Jury" means Andhra Pradesh State T.V. Film Awards Committee as may be constituted from time to time by the Government of Andhra Pradesh.

(e) "Managing Director" means Managing Director, Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited.

(f) "Producer" Includes an individual producer, a production Company, a Government Department or a Government company or a Government recognized institute.

(g) "Telugu Channel" means Channels Telecasting T.V. Films through Satellite Transmission in Telugu language in Andhra Pradesh, and

హెచ్) "టి.వి. ఫిల్ములు (చిత్రాలు) అంటే తెలుగు ఛానల్ ద్వారా తెలుగు భాషలో ప్రసారం చేయు టెలిఫిల్ములు లేదా టి.వి. ఫీచర్స్ లేదా టి.వి మెగా సీరియల్స్ లేదా టి.వి. డెయిలీ సీరియల్స్ లేదా టి.వి. బాలల చిత్రాలు లేదా టి.వి. డాక్యుమెంటరీ చిత్రాలు లేదా టి.వి. సామాజిక సంబంధిత చిత్రాలు లేదా టి.వి. విద్యా విషయక చిత్రాలు అని అర్థం.

**నిర్వాహకులు :**

4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఆయా సమయాలలో ప్రకటించిన బహుమతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టి.వి. మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేస్తుంది.

**కేటగిరీలు :**

5. బహుమతులను ఈ క్రింది కేటగిరీల క్రింద నిర్ణయిస్తారు.

ఎ) **టెలి చిత్రాలు :**

ఒక టెలిచిత్రం అంటే ఏదేని ఒక సంవత్సరంలో 45 నుండి 120 నిమిషాల నిడివితో ఒకటి/రెండు/ మూడు ఎపిసోడ్‌లలో వరుసగా ప్రసారం చేసి ఉండాలి.

బి) **టి.వి. ఫీచర్స్ :**

వారం వారీ ప్రసారమయ్యే అన్ని టి.వి. ఫీచర్స్ ఏదేని ఒక సంవత్సరంలో క్విజ్‌లు, ఆటలు, నాట్యాలు మరియు ఇతర యాంకర్ ఆధారిత కార్యక్రమాలు 13 ఎపిసోడ్‌లకు తగ్గకుండా ఉండాలి.

సి) **టి.వి. మెగాసీరియల్స్ :**

అన్ని వారం వారీ సీరియల్స్ ఏదేని సంవత్సరంలో 27 ఎపిసోడ్లకు తగ్గకుండా పూర్తి అయ్యేవిగా ఉండాలి.

డి) **టి.వి. రోజు వారీ సీరియల్స్ :**

అన్ని రోజు వారీ సీరియల్స్ ఏదేని సంవత్సరంలో 100 ఎపిసోడ్లకు తగ్గకుండా పూర్తి అయ్యేవిగా ఉండాలి.

ఇ) **టి.వి. బాలల చిత్రాలు :**

ఒక టి.వి. బాలల చిత్రం అనేది బాలల ఇతివృత్తంగా ఉండి, ఆ చిత్రంలో బాలల ప్రధాన పాత్రధారులుగా ఉండి, వారి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి

(h) "T.V. Films" means Tele Films or T.V. features or T.V. Mega Serials or T.V. Daily Serials or T.V. Children's Films or T.V. Documentary Films or T.V. Socially Relevant Films and T.V. Educational Films in Telugu Language telecast over Telugu Channel.

**ORGANISERS :**

4. The Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited will organize the Awards as may be notified from time to time on behalf of the Government of Andhra Pradesh.

**CATEGORIES :**

5. The Awards will be adjudged under the following Categories :

**(a) Tele Films :**

A Tele Film is a one that is of 45 to 120 minutes of duration, telecast continuously in one/two/ three episode(s) with a common story line in a particular year.

**(b) T.V. Features :**

All T.V. Features that have completed not less than 13 episodes on Quizzes, Games, Dances, and other anchor based programs telecast during the particular year.

**(c) T.V. Mega Serials :**

All weekly serials that have completed not less than 27 episodes in a particular year.

**(d) T.V. Daily Serials :**

All daily serials that have completed not less than 100 episodes in a particular year.

**(e) T.V. Children's Films :**

A T.V. Children film is one that is based on a Children's theme that helps to develop their personal development and

చేయడానికి సహాయపడేదిగాను, వారికి వినోదాన్ని అందించేదిగాను ఉండాలి.

**ఎఫ్) టి.వి డాక్యుమెంటరీ చిత్రాలు :**

ఒక టి.వి డాక్యుమెంటరీ చిత్రం అనేది ఒక విషయం ఇతివృత్తంగా ఉండి ఏదేని సంవత్సరంలో ప్రసారం చేసి ఉండాలి.

**జి) టి.వి సామాజిక సంబంధిత చిత్రాలు :**

ఒక టి.వి. సామాజిక సంబంధిత చిత్రం అంటే సామాజిక ఇతివృత్తంపై ఏదేని ఒక సంవత్సరంలో ప్రసారం చేసి ఉండాలి.

**హెచ్) టి.వి. విద్యా విషయక చిత్రాలు :**

ఒక టి.వి. విద్యావిషయక చిత్రం అనేది వైజ్ఞానిక, సందేశాత్మక, ప్రయోగాత్మక మరియు విద్యా విషయక ఇతివృత్తాలపై ఏదేని ఒక సంవత్సరంలో ప్రసారం చేసి ఉండాలి.

**ఐ) టి.వి. న్యూస్ రీడర్ :**

**వివిధ కేటగిరీలకు బహుమతులు :**

6. పైన పేర్కొన్న వివిధ కేటగిరీలలో న్యాయ నిర్ణయం చేసే బహుమతుల వివరాలను ఈ నిబంధనావళి అనుసూచి 1లో ఇవ్వడమయింది.

**అవార్డులకోసం అర్హత :**

7. ఎ) తెలుగుభాషలో నిర్మితమై, బహుమతులను ప్రకటించవలసిన గత సంవత్సరం జనవరి 1వ తేదీ నుండి డిసెంబరు 31వ తేదీ మధ్య (రెండు రోజులను కలుపుకొని) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు చానలు ద్వారా ప్రసారం అయిన అన్ని టి.వి. చిత్రాలు బహుమతుల నిమిత్తం పాల్గొనడానికి అర్హత కలిగి ఉంటాయి.

బి) తెలుగుభాషలో నిర్మితమై, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెలిఫిల్ములు, టి.వి. ఫీచర్స్, టి.వి. మెగా సీరియల్స్, రోజువారీ సీరియల్స్, బాలల చిత్రాలు, డాక్యుమెంటరీ చిత్రాలు, సామాజిక సంబంధిత చిత్రాలు మరియు విద్యావిషయక చిత్రాలుగా ప్రసారం అయిన అన్ని టి.వి. చిత్రాలు సంబంధిత కేటగిరీకి అర్హత కలిగివుంటాయి. అంతేకాకుండా, అవి తెలుగు చానలు ద్వారా నిర్ణయించిన కాలపరిమితికి లోబడి ఉండాలి. వాటికి సంబంధించిన ధృవపత్రాన్ని నమూనా – 2లో మాదిరిగా దాఖలు చేయాలి.

caters to their entertainment, involving them in main characters.

**(f) T.V. Documentary Films :**

A T.V. Documentary film is one that is on a particular theme telecast in a particular year.

**(g) T.V. Socially Relevant Films :**

A T.V. Socially Relevant film is one that is on Social themes telecast during the particular year.

**(h) T.V. Educational Films :**

A T.V. Educational film is one that is on Scientific, Instructional, Experimental and Educational themes telecast during the particular year.

**(i) T.V. News Reader :**

**AWARDS FOR DIFFERENT CATEGORIES :**

6. The Awards, which will be adjudged in different categories stated above, are given in Schedule-I to these Regulations.

**ELIGIBILITY :**

7. a) All T.V. Films in Telugu Language produced and telecast over Telugu Channels in the Andhra Pradesh State, between 1st January and 31st December (both days inclusive) of the year previous to the one in which the awards to be announced, are eligible for entry for Awards.

b) All T.V. Films in Telugu language that are telecast in Andhra Pradesh State as Tele Films, T.V. Features, T.V. Mega Serials, T.V. Daily Serials, T.V. Children's Films, T.V. Documentary Films, T.V. Socially Relevant Films and T.V. Educational Films are eligible in the respective category and also they have to be on the lines of durational prescribed by Telugu Channels. A certificate to that effect shall be produced from them as in Form-II.

సి) అన్ని కేటగిరీల క్రింద ఏవేని ప్రభుత్వ ఏజన్సీలు నిర్మించిన టి.వి. చిత్రాలతో పాటు భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా తెలుగు భాషలో నిర్మించిన అన్ని టి.వి. చిత్రాలు బహుమతులకు అర్హత కలిగి ఉంటాయి.

డి) మెగా సీరియల్స్, రోజువారీ సీరియల్స్ నిర్మాతలు వారి టెలికాస్ట్ పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం పోటీలో పాల్గొనవచ్చును. పూర్వపు సంవత్సరంలో ఏదేని సీరియలు లేదా ఈ సీరియల్స్ ఆర్టిస్టు లేదా టెక్నిషియన్స్ ఏదేని ఒకానొక బహుమతిని పొందినట్లయితే, ఆ తరువాత సంవత్సరంలో అట్టి అవార్డుకు సదరు సీరియలు లేదా ఆర్టిస్టు లేదా టెక్నీషియన్‌లను పరిగణలోనికి తీసుకోరాదు. అయితే, అదే సీరియల్‌లో పూర్వపు సంవత్సరాలలో ఏదేని ఇతర బహుమతిని వారు పొందినట్లయితే, తరువాయి సంవత్సరాలలో అట్టి అవార్డుల నిమిత్తం పరిశీలించేందుకు వారు అనర్హులుగా ఉంటారు.

ఇ) ఎంట్రీఫారంలో పేర్కొనబడిన పేర్లు గల వ్యక్తులు, టి.వి. చిత్రాలు, టి.వి. ఫిల్మ్ క్రెడిట్ టైటిల్స్‌లో పేర్లు ఉన్న వ్యక్తులు మాత్రమే అవార్డుకు అర్హులు. అయితే న్యాయ నిర్ణేతల దృష్టిలో ఎంట్రీఫారంలో అర్హులైన కళాకారుల మరియు సాంకేతిక నిపుణుల పేర్లను పేర్కొనక పోయినా లేదా వివిధ వ్యక్తిగత అవార్డుల కోసం పేర్కొని లేదా టి.వి. చిత్రాల టైటిల్స్‌లో పేర్లు లేకపోయినా వారిని అవార్డుల కోసం న్యాయనిర్ణేతలు పరిశీలించవచ్చును.

ఎఫ్) కార్పోరేషన్‌లో సిబ్బంది సభ్యులు ఏదేని కేటగిరీలో బహుమతి పొందడానికి అర్హత కలిగి ఉండరు.

జి) ఎప్పటికప్పుడు నిర్ణయించిన తేదీకు ముందుగానీ, ఆ తేదీనకానీ నిర్ణీత నమూనాలో ఎంట్రీలను / దరఖాస్తులను మేనేజింగ్ డైరెక్టర్‌కు సమర్పించాలి.

హెచ్) ఎంట్రీఫారంలోని సూచించిన పేర్లు టి.వి. చిత్రంలో / సమర్పించిన టి.వి. చిత్రం ఎపిసోడ్‌లలో కనిపించే క్రెడిట్ టైటిల్స్‌తో సరిపోయేటట్లు నిర్మాత / నిర్మాణ సంస్థ జాగ్రత్త వహించాలి. టి.వి. చిత్రంలోని పాల్గొన్న కళాకారుల మరియు సాంకేతిక నిపుణుల పేర్లను మరియు ఎపిసోడ్‌లలో ఎక్కువ సమయం కనిపించే కళాకారుల పేర్లను మాత్రమే ఎంట్రీ

c) All T.V. Films in Telugu language produced anywhere in India including T.V. Films produced by any Government Agencies under all the categories shall be eligible for awards.

d) Producers of Mega Serials and Daily Serials can contest every year till their Telecast is completed. If any Serial or Artiste or Technician of these Serials confers any particular Award in the previous years, then that Serial or Artiste or Technician shall not be considered for that particular Award in the subsequent years, but they are eligible to be considered for other awards in subsequent years provided if they have not received any such Award in the previous years in the same serial.

e) Only those persons and T.V. Films whose names are furnished in the Entry form and whose names are on the credit titles of the T.V. Film shall be eligible for the award. However, in the opinion of jury, the names of deserving artistes and technicians are not furnished or furnished for different individual awards in the Entry Form or whose names do not appear in the credit titles of the T.V. Films, the jury can consider them also for awards.

f) Members of staff of the Corporation will not be eligible for the award in any category.

g) Entries/Applications in the prescribed Form shall be submitted to the Managing Director on or before such date as may be fixed by him from time to time.

h) The Producer/Production Company shall ensure that the names indicated in the Entry Form tally with the credit titles appearing in the T.V. Film and also artistes participating in the Episodes submitted for entry. Only such names of artistes and technicians participated in the T.V. Film and appearing for sufficient period in the episodes submitted along with Entry Form must be nominated. The name of the role

ఫారంతో పాటు తప్పకుండా పేర్కొనాలి. నటీనటుల పేర్లతో పాటు ప్రతీ కళాకారుడు పోషించిన పాత్ర పేరు కూడా స్పష్టంగా పేర్కొనాలి.

ఐ) ఎంట్రీ ఫారంలోని 9వ గడిలో సమాచారాన్ని సమర్పించేటప్పుడు, పూర్తి పోస్టల్ చిరునామా, టెలిఫోన్ నంబర్లు తెలిపేవిధంగా నిర్మాత/నిర్మాణ సంస్థ జాగ్రత్త వహించాలి. ఆ తదుపరి చిరునామాలలోను టెలిఫోను నంబర్లలోనూ మార్పులున్నట్లయితే అట్టి మార్పులను సంస్థకు తెలియజేయడం ఆయన/వారి బాధ్యత. ఈ విషయంలో ఏవేని లోటుపాట్లకు సంస్థ బాధ్యత వహించదు.

జె) ఒక కేటగిరీలో నమోదైన టి.వి. చిత్రాలకు మరొక కేటగిరీలో ఎంట్రీకి అర్హత ఉండదు.

కె) తెలుగుభాషలో చేసిని ఏవేని వీడియో నమూనాలలో వాస్తవంగా చిత్రీకరించినట్టి టి.వి. చిత్రాలు ఈ అవార్డుల ఎంట్రీకోసం అర్హత కలిగి ఉంటాయి.

ఎల్) సమర్పించిన టి.వి. చిత్రాలు తెలుగు చానల్ ద్వారా ప్రసారం చేసినట్లుగానే దాని వాస్తవ రూపంలో ఉండాలి. ప్రసారం చేసిన తరువాత అందులో నిర్మాత ఎలాంటి మార్పులను చేయరాదు.

యం) తర్జుమా చేసిని లేదా రీమేక్ చేసిని టి.వి. చిత్రాలు ఈ అవార్డుల కోసం ఎంట్రీకి పనికిరావు.

**ఎంట్రీలు అందడానికి చివరి తేది :**

8. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టి.వి. మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ లిమిటెడ్‌కు ఎంట్రీ / దరఖాస్తు అందవలసిన చివరి తేది : 31.03.2017.

**ఎంట్రీ కోసం పద్ధతి :**

9. ఎ) నిర్మాత తన టి.వి. చిత్రాన్ని ఏదేని ఒక కేటగిరీలోనే నమోదు చేయాలి.

బి) అన్ని టి.వి. చిత్రాలు వాటికి సంబంధించిన కేటగిరీలలో 1వ అనుసూచిలో పేర్కొన్న టి.వి. చిత్ర నిర్మాణం మరియు వ్యక్తిగత బహుమతులకోసం నమోదు చేయవచ్చును.

10. నిర్మాత ఆయన/ఆమె చిత్రం ఎంట్రీని 1వ నమూనాలోని ఫారంలో మాదిరిగా సమర్పించాలి. ఎంట్రీ ఫారంలో నిర్మాత మాత్రమే సంతకం చేయాలి. నిర్మాత కాకుండా,

played by each individual artiste also must be mentioned clearly in addition to name of the artiste.

i) While furnishing information on Column No.9 of the Entry Form, the producer / Production company should ensure that complete postal address, telephone numbers, are furnished. It is his/their responsibility to intimate any subsequent change in the addresses, telephone numbers, to the Corporation and the Corporation will not be responsible for any ommisions.

j) T.V. Films entered in one category shall not be eligible for entry in another category.

k) T.V. Films originally shot in any of the video formats made in Telugu language are eligible for entry for awards.

l) T.V. submitted should be in their original form as telecast over Telugu Channel. The producer should not make any changes whatsoever there in after the telecast is over.

m) A T.V. Film, which is a Dubbed Version or Remake Version, shall not be eligible for Entry for Awards.

**LAST DATE FOR RECEIPT OF ENTRY :**

8. Last date for receipt of the Entry / Application by the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited shall be 31.03.2017.

**PROCEDURE FOR ENTRY :**

9. a) A T.V. Film shall be entered only by its producer in any one category.

b) All the T.V. Films can be entered for their production in their respective categories and for individual awards mentioned in the Schedule-I.

10. The producer should submit his / her entry in the Entry Form as in Form-I. The Entry Form should be signed by the producer only and no entry will be entertained / considered if it is

ఎవరైనా ఇతర వ్యక్తులు అందులో సంతకం చేసినట్లయితే అట్టి ఎంట్రీని స్వీకరించడం/పరిశీలించడం జరుగదు. ఆ ఫారం అన్నివిధాలా సమగ్రంగా పూర్తిచేసి ఉండాలి. 11వ నిబంధనలో పేర్కొన్న పూర్తి సమాచారాన్ని జతపరచాలి. లేని ఎడల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టి.వి. మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ అట్టి నమోదును తిరస్కరిస్తుంది.

11. ఎంట్రీఫారంతో పాటుగా ఈ క్రింది వాటిని కూడా నిర్మాత సమర్పించాలి.

ఎ) టెలిఫిల్ము, టి.వి. ఫీచర్, టి.వి. మెగా సీరియల్, టి.వి డైలీ సీరియల్ కోసం రూ. 5000/–లు ఇతర కేటగిరీల కోసం రూ. 2000/–లు తిరిగి చెల్లించదగని డిమాండు డ్రాఫ్టు/బ్యాంకర్సు చెక్కు రూపంలో “ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం టి.వి. & థియేటర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్” పేరిట హైదరాబాదులో చెల్లించదగు విధంగా ఎంట్రీ రుసుము.

బి) టి.వి. చిత్రాన్ని తమ చానల్ ద్వారా ప్రసారం చేయడమైందని, ఇది తాము నిర్ణయించిన కాలపరిమితిలోనే ఉందని సంబంధిత తెలుగు చానల్స్ నుండి తమ లెటర్ హెడ్డులో నమూనా – 2లో మాదిరిగా ఒక ధృవపత్రం.

సి) మెగాసీరియల్‌కు మరియు డైలీ సీరియల్‌కు నిర్మాత ఇష్టానుసారం ఖచ్చితమైన వరుసలో ఏదేని 13 ఎపిసోడ్‌లకు ప్రతి ఎపిసోడ్‌కు ముందు ఎపిసోడ్ నంబరును పొందుపరచి సమర్పించాలి. ఎట్టి పరిస్థితులలోను ఎపిసోడుకు ఎపిసోడుకు మధ్యలో వాణిజ్య ప్రకటనలు, రీక్యాప్స్ మరియు క్రెడిట్ టైటిల్స్‌గాని ఉండకూడదు. క్రెడిట్ టైటిల్స్ ఎపిసోడ్‌లకు ప్రారంభంలోగాని మరియు ముగింపులోగాని ఉండవచ్చును.

డి) ప్రామాణిక ఎ4 సైజు పేపరుపై టి.వి. చిత్రం యొక్క పూర్తి కథానుసారాంశమును 2 పుటలలో మరియు ప్రతి ఎపిసోడ్ యొక్క సారాంశమును ఒక్క పుటలో 1/4 వంతు చొప్పున 13 ఎపిసోడ్‌లకు కలిపి 4 పుటలు మించకుండా 20 ప్రతులు.

ఇ) తెలుగు చానల్ ఆమోదించినట్లుగా తెలుగులో సవివరమైన డైలాగ్ స్క్రిప్టు ప్రతి ఒకటి.

signed by other than producer. The Form must be complete in all respects and should be accompanied by all the material mentioned in Regulation No.11, failing which the entry liable to be rejected by the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited.

11. Along with the Entry Form, the following shall also be furnished by the Producer.

a) A non-refundable entry fee of Rs.5000/- for Tele Film, T.V. feature. T.V. Mega Serials, T.V. Daily Serial, and Rs.2000/- for other categories by way of Demand Draft/Banker's Cheque in favour of "Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited" payable at Hyderabad.

b) A certificate as Form-II from Telugu Channel in their letter head to the effect that T.V. Film telecast over their channel and also it is on the lines of duration prescribed by them.

c) Mega Serials and Daily Serials any 13 episodes in strict continuity should be presented with the episode number at the beginning of each episode as per the choice of the producer. They should not contain advertisements, recaps, and credit titles in between the episodes. However, the credit titles may be retained at the beginning and end of the last episode.

d) Twenty copies of brief synopsis on a broad conceptual idea of whole story of the T.V. Films indicating the issues focused up in less than 2 pages and episode wise summary of each episode in about a quarter page i.e. summary of all 13 episodes in less than 4 pages on a standard A4 size paper.

e) One copy of detailed dialogue script in Telugu as accepted by Telugu Channel.

ఎఫ్) తమ టి.వి చిత్రాన్ని పాటల రచయిత, నేపధ్య గాయకుడు, నేపద్యగాయని అవార్డులకు పరిశీలించాలని నిర్మాత కోరినట్లయితే, ఆ టి.వి. చిత్ర పాటల రచయిత, నేపద్యగాయని, గాయకుల పేర్లను ప్రామాణిక ఎ4 సైజు పేపరుపై 20 ప్రతుల మరియు టి.వి. చిత్రం యొక్క ఎపిసోడ్‌లలో ఉన్న పాటల సి.డి./డి.వి.డి. (ఆడియో/వీడియో).

జి) ఫారం-3లో మాదిరిగా ప్రామాణిక ఎ4 సైజు పేపరులో ఇరవై నమూనా ప్రతులు.

హెచ్) టి.వి. చిత్రం సన్నివేశాలనుండి పోస్టుకార్డు సైజులో ముఖ్యమైన ఘట్టాల యొక్క ఐదు స్టిల్ ఫోటోల సెట్ ఒకటి.

ఐ) ఎంట్రీ ఫారంలోని 9వ గడిలో పేర్కొన్న వ్యక్తుల ఇటీవల తీయించుకున్న పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ సెట్ ఒకటి.

జె) ఫారం-4లో రూ.20/-ల విలువ గల స్టాంపు కాగితంపై ఒక డిక్లరేషన్.

**ఎంపిక చేయు పద్ధతి :**

12. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు నియమించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి.వి. చిత్ర నంది బహుమతుల కమిటీ ఈ అవార్డుల ఎంపికను నిర్ణయిస్తుంది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించి, నామినేటు చేయువిధంగా ఛైర్మను, సభ్యులు ఉంటారు. మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి.వి. చిత్ర నంది బహుమతుల కమిటీ సభ్య సమావేశ కర్తగా ఉండాలి.

13. న్యాయనిర్ణేతలు ఏ అవార్డుకైనా ఎపిసోడ్‌లలో కనిపించే పాత్రలను పోషించిన నటీనటుల పేర్లను మాత్రమే పరిశీలించడం జరుగుతుంది మరియు ఎపిసోడ్‌లలో ప్రధాన భూమికను పోషించకుండా ఎంట్రీ నమూనాలో గల వారి పేర్లను పరిశీలించడం జరుగదు.

14. ఎ) అవార్డుల కోసం నమోదైన టి.వి. చిత్రాలతో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని సంబంధం కలిగి ఉన్న ఎవరేని వ్యక్తి జ్యూరీ ప్యానెల్‌లో ఉండడానికి అర్హుడుగా ఉండకూడదు.

బి) ఎవరి పనినైతే నిర్ణయించవలసి ఉంటుందో అట్టి వారితో రక్తసంబంధం లేదా వైవాహిక సంబంధం కలిగిన ఏ వ్యక్తి జ్యూరీ ప్యానల్‌లో పనిచేయడానికి అర్హులై ఉండకూడదు.

f) Twenty Copies of lyrics in Telugu language on standard A4 size paper along with name(s) of Lyric Writer(s), Singer(s), and CD/DVD (audio/video) of the song(s) of the T.V. Films appearing in episodes submitted, if the producer desires his T.V. Film to be considered for the Awards Lyric, Male Playback Singer, Female Playback Singer.

g) Twenty copies of proforma in standard A4 size paper as in Form-III.

h) A set of Five Still photographs of important scenes in post card size from the T.V. Film.

i) A set of latest photographs in passport size of the persons mentioned in Column No.9 of the Entry Form

j) A Declaration on a stamp paper of the value of Rs.20/- in Form-IV.

**PROCEDURE FOR SELECTION :**

12. Selection of Awards will be decided by the Andhra Pradesh State Nandi T.V. Film Awards Committee constituted from time to time by Government of Andhra Pradesh consists of a Chairman and such number of members as decided and nominated by the Government of Andhra Pradesh. The Managing Director shall be the member - convener of the Andhra Pradesh State Nandi T.V. Film Awards Committee.

13. The names of the characters which appear in the episodes only should be considered by the jury for any award and not the names appeared in the Entry Form, who have not played a significant role in the episodes submitted for entry.

14. a) Any person directly or indirectly associated with the T.V. Film entered for awards shall not be eligible to serve on the Jury panel.

b) Any person who is related either by blood or marriage to any of those whose work is to be adjudged shall not also be eligible to serve on the Jury panel.

సి) ఏదేని సంవత్సరంలో అవార్డుల కోసం నమోదైన ఏదేని టి.వి. చిత్రం లేదా టి.వి. చిత్రాలతో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని తనకు సంబంధం లేదని, లేదా ఏదేని సంవత్సరంలో అవార్డుల కోసం ఎవరి పనినైతే నిర్ణయించవలసి ఉంటుందో అట్టి వారితో రక్త సంబంధం గాని, వైవాహిక సంబంధం గాని లేదన్న మేరకు జ్యూరీలోని ప్రతి సభ్యుని నుండి ఒక డిక్లరేషన్‌ను పొందాలి.

15. జ్యూరీ తమ సొంత కార్య పద్ధతిని నిర్ధారిస్తుంది.

16. ఎ) ఒక్కొక్క కేటగిరీ నుండి అందిన ఎంట్రీల నుండి అవార్డుల కోసం టి.వి. చిత్రాలను జ్యూరీ పరిశీలించాలి.

బి) 1వ అనుసూచిని అనుసరించి మాత్రమే అవార్డుల సంఖ్యను జ్యూరీ ఎంపిక చేయాలి.

సి) ఏ కేటగిరీలో నమోదు అందిందో అట్టి కేటగిరీని మార్చే హక్కును జ్యూరీ కలిగి ఉండకూడదు.

17. ఏదేని ఒక కేటగిరీలోని ఎంట్రీలు అవసరమైన ప్రమాణాలకు తగినట్లుగా లేవని జ్యూరీ అభిప్రాయ పడినట్లయితే, అట్టి కేటగిరీలో అవార్డును ఇవ్వకపోవచ్చునే సిఫార్సు చేసే విచక్షణాధికారం జ్యూరీ కలిగి ఉండాలి.

18. ప్రభుత్వ విధానాలను విమర్శించే, మత సామరస్యానికి విఘాతం కలిగించే, హింసా ప్రవృత్తిని హద్దుమీరి చిత్రీకరించడం, ఏ కారణం లేకుండా విద్యార్థిలోకాన్ని క్రమశిక్షణా రహితంగా చిత్రీకరించడం, అశ్లీల సన్నివేశాలతో పురుషులు, స్త్రీలపై అత్యాచారం చేసే సన్నివేశాలు, అసభ్యకరమైన పదజాలంతో కూడిన మాటలు మరియు ఆచరణలో ఉన్న సాంప్రదాయాలకు భిన్నంగా చిత్రీకరించిన ఏదైన సన్నివేశాలు గల అట్టి ఇతివృత్తంతోగల ఎంట్రీలన్నింటికి ఈ నిబంధనల ప్రకారం అవార్డుల కోసం, అట్టి టి.వి. చిత్రాల ఎంపికను జ్యూరీ పరిశీలించక పోవచ్చును.

19. అందినటువంటి ఏదేని ఎంట్రీ కోసం జ్యూరీలోని ఎవరేని సభ్యుడు ప్రచారం చేస్తునట్లు కనుగొన్నట్లయితే జ్యూరీ సభ్యత్వం నుండి అనర్హతకు పాత్రుడవుతాడు.

20. యోగ్యతాక్రమంలో ఎంపిక చేసి జ్యూరీ అవార్డులను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలి.

c) A declaration shall be obtained from every member of the Jury that he/she is not connected either directly or indirectly in any manner with any of the T.V. Film or T.V. Films entered for awards of the particular year or is related either by blood or marriage to any of those whose work is to be adjudged for awards for the particular year.

15. The Jury will determine its own work procedure.

16. a) The Jury should consider the T.V. Films for awards from among the entries received from each category.

b) The Jury shall select the number of Awards as per the Schedule-I only.

c) The Jury shall not have right to change the category in which an entry is received.

17. The Jury shall have the discretion to recommend that an award in any particular category may not be given if they are of the opinion that the entries in that category are not of the required standard.

18. All the entries with such subjects that criticize the policies of the Government, disrupting communal harmony, deal with excessive violence, indiscipline among student community beyond reasonable limit, sex, assault on women by men bordering on obscenity, vulgar dialogue, and anything that is prejudicial to the time tested traditions and culture, the Jury may not consider selecting such T.V. Films for awards under these Regulations.

19. Any member of the Jury found canvassing for particular Entries received will be liable to be disqualified from the membership of the Jury.

20. The Jury shall recommend awards to the State Government in order of merit.

21. ఏవేని వ్యక్తిగత అవార్డుల కేటగిరీలో ఒకరికంటే ఎక్కువ మంది ఉన్నట్లయితే అట్టి వ్యక్తులందరికీ విడివిడిగా నంది బహుమతిని మాత్రమే ఇవ్వాలి. నగదు బహుమతిని సమానంగా పంచడమవుతుంది.

22. లోగడ రెగ్యులర్ అవార్డుల క్రిందకు రాని మూడు ప్రత్యేక జ్యూరీ అవార్డులను టి.వి. చిత్రాలకు లేదా ఎంట్రీలు అందిన టి.వి. చిత్రాలు/వ్యక్తులకు జ్యూరీ సిఫారసు చేయవచ్చును.

23. జ్యూరీకి కావలసిన ఏదేని సమాచారాన్ని/స్పష్టీకరణలను ఇవ్వడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టి.వి. మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు మరియు / లేదా తన నామినీ జ్యూరీ చర్చలలో పాల్గొనాలి.

24. అవార్డుల కోసం ఎంట్రీ అందిన ఏదేని టి.వి. చిత్రం ఎంపిక చేయడానికి లేదా తిరస్కరించే విషయంలో జ్యూరీ నిర్ణయమే అంతిమమై ఉంటుంది.

25. అవార్డు విజేతలను జ్యూరీ ఎంపికచేసి, తమ నివేదికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పించాలి.

**సాధారణ విషయాలు :**

26. దరఖాస్తు ఫారాల కొరకు మా సంస్థ వెబ్‌సైట్ www.apsftvtdc.in ను సంప్రదించి, పూర్తిచేసిన దరఖాస్తులను హైదరాబాద్‌లోని మా సంస్థ కార్యాలయమునకు పంపగలరు.

27. బహుమతి గెలిచిన టి.వి. చిత్రాలను వివిధ సందర్భాలలో, దేశంలో వివిధ ప్రదేశాలలో ప్రదర్శించడానికి రాష్ట్ర ప్రభుత్వం / కార్పోరేషన్ హక్కు కలిగి ఉంటుంది.

28. అవార్డులను గెలుచుకున్న టి.వి చిత్రాల ప్రతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభిలేఖనా శాఖ/సంస్థ ఆధీనంలో తప్పనిసరిగా ఉంచాలి. ఈ ముద్రిత ప్రతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభిలేఖనా శాఖ / సంస్థ ఆధీనంలో ఉంచడానికి సంబంధించి, అవార్డును గెలుచుకొన్న టి.వి. చిత్ర నిర్మాత సదరు బాధ్యతను కలిగివుంటారు.

21. If more than one person is involved in any individual category of awards, all such persons shall be given individual Nandi only, and the cash prize will be divided equally.

22. The Jury can recommend three special Jury Awards not already covered by the regular awards, to the T.V. Films or individuals responsible for significant aspect of T.V. films for which entries were received.

23. The Managing Director of the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited and/or/his/her nominee will be present at the time of the deliberations of the Jury in order to provide information/clarifications if any, required by the Jury.

24. The Decision of the Jury regarding the selection or rejection of any T.V. Film entered for Awards shall be final.

25. The Jury shall select the Award Winners and give its report to the Government of Andhra Pradesh.

**GENERAL :**

26. Entry form's should be submitted through online at www.apsftvtdc.in after submitting the form, applied application form, D.D. & etc. hard copies should be sent to Hyderabad.

27. The State Government / Corporation shall be entitled to exhibit award winning T.V. Films on different occasions at the different places in the country.

28. A copy of the State Awards winning T.V. Film should compulsory be deposited with the Andhra Pradesh State Archives / Corporation. The Producer of the Award winning T.V. Film is responsible for depositing a CD/ DVD with the Andhra Pradesh State Archives / Corporation.

29. ఏదేని ఎంట్రీ కోసం ఏ రూపంలోనైనా ప్రచారం చేయడాన్ని ఖచ్చితంగా నిషేధించాలి. అట్టి ఎంట్రీలు అవార్డుల కోసం పనికి రావు.

30. జ్యూరీ సభ్యులు లేదా సంస్థ లేదా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై బహిరంగ విమర్శలకు దూషణలకు పాల్పడిన వ్యక్తులను అందుకు పర్యావసానంగా మూడు సంవత్సరాల కాలం ఏ విధమైన ప్రభుత్వ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులుగా ప్రకటించాలి.

31. తర్జుమా చేయబడిన లేదా రీమేక్ చేయబడిన టి.వి. చిత్రాలను అవార్డుల కోసం పరిశీలించకూడదు. అట్టి టి.వి చిత్రాలు తర్జుమా చేయబడలేదని లేదా రీమేక్ కాదని దరఖాస్తు దారు ధృవీకరించాలి. ఏదేని తప్పుడు సమాచారం ఇచ్చే ఎవరేని దరఖాస్తుదారు తదుపరి 5 (అయిదు) సంవత్సరాల కాలం పాటు అన్ని కేటగిరీలో మున్ముందు అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అనర్హుడు. మూల చిత్రంగా సమర్పించబడిన టి.వి. చిత్రం వాస్తవానికి తర్జుమా చేసినదని లేదా రీమేక్ చేసినదన్న మేరకు ఖచ్చితమైన సమాచారం జ్యూరీకి అందినట్లయితే అట్టి టి.వి. చిత్రాన్ని తిలకించరాదు. ఏదేని కేటగిదీలో అవార్డు ప్రకటించబడిన ఏదేని టి.వి. చిత్రం ఆ తర్వాత, అట్టి టి.వి. చిత్రం తర్జుమా చేయబడిందని లేదా రీమేక్ చేయబడిందని రుజువైతే అట్టి అవార్డును బహుకరించినప్పటికీ ఆ పిమ్మట అవార్డును ఉపసంహరించడమవుతుంది.

32. ప్రదర్శన కోసం కోరిని ప్రతిసారి తెలుగు చానల్‌లో ప్రసారం చేసిన టి.వి. చిత్రం సి.డి./డి.వి.డి. నిర్మాత తన సొంత ఖర్చుతో పంపాలి. టి.వి. చిత్రం సి.డి./డి.వి.డి. నిర్ణీత తేదీ లోపల అందనట్లయితే ఎంట్రీని తిరస్కరించడానికి సంస్థ హక్కు కలిగి ఉంటుంది. తమ స్వాధీనంలో ఉన్నప్పుడు టి.వి. చిత్రంకు ఏదేని హాని లేదా నష్టం జరిగితే అందుకు సంస్థ/రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించదు.

33. సంస్థ పంపించమని అడిగినపుడల్లా తన టి.వి. చిత్రంలోని ముఖ్యమైన క్లిప్పింగులను నిర్మాత పంపించాలి.

34. అవార్డు కోసం ఎంట్రీని సమర్పించే వ్యక్తి ఈ నిబంధనలను అంగీకరించినట్లుగా భావించాలి.

29. Canvassing in any form for any entry is strictly forbidden and such entries shall be disqualified for awards.

30. The Persons who have gone public with criticism and casting aspersions on the decisions of the Jury members or the Corporation or the Government, shall be disqualified from applying to any Government Awards for a consequent period of 3 (three) years.

31. A T.V. Film, which is dubbed version or remake version, shall not be considered for the Awards. The entrant shall certify that the T.V. Film is not 'Dubbed version ' or 'Remake version'. Any applicant who gives any wrong declaration shall not be eligible to apply for future awards in all categories for a period of 5 (five) years. If the jury receives foolproof information that the T.V. Film submitted as 'Straight version' is actually a 'Dubbed' or 'Remake', one such T.V. Film(s) shall be debarred from screening. Even if an award has been announced for any T.V. Film in any category and later proved that the said T.V. Film is a 'Dubbed' or a 'Remake'; one such Award will be withdrawn even after it is presented.

32. The producer shall send the CD/DVD of the T.V. Film, telecast over Telugu Channel, whenever called for screening at his own cost and risk. The corporation reserves the right to reject any entry if the CD/DVD of the T.V. Film is not received by the prescribed date. The corporation / State Government shall not be responsible for any loss or damage to the CD/DVD of T.V. Film while in their possession.

33. The Producer shall send the important clippings of his film whenever called for by the Corporation.

34. A person submitting an entry for the award shall be deemed to have accepted these Regulations.

35. సంస్థ / రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్ధారించే స్థలం, తేదీలలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించవచ్చును.

36. ఈ నిబంధనల పరిధి క్రిందకు వచ్చే లేదా రాని అంశాలు, ఈ నిబంధనల వివరణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయమే అంతిమమై ఉంటుంది.

37. ఎంట్రీ ఫారాలు, ఇతర పత్రాలు అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు క్రింది చిరునామాకు పంపాలి.

**మేనేజింగ్ డైరెక్టరు :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టి.వి. మరియు

నాటకరంగ అభివృద్ధి సంస్థ లిమిటెడ్,

10-2-1, ఎఫ్.డి.సి. కాంప్లెక్స్,

ఏ.సి.గార్డ్స్, హైదరాబాద్-500 028.

35. The function for the presentation of Awards may be held at such place, date as the Corporation / State Government may determine from time to time.\

36. The decision of the Government of Andhra Pradesh in respect of matters covered or not covered by these regulations and of Interpretation of these Regulations shall be final.

37. The T.V. News Reader Award is one that pertains to the T.V. News Reading on various News items in Telugu telecast in the T.V. Channel in a particular year.

38. **THE FOLLOWING ARE TO BE FURNISHED BY THE NEWS CHANNEL IN RESPECT OF THE NOMINEE FOR THE BEST NEWS READER AWARD.**

(i) 13 best news bulletins for each nominee nominated for the award telecast in the news channel not exceeding half an hour in DVD format for each nomination.

(ii) Certificate of News channel about telecast of News Bulletin contain the particulars of day, time etc. along with 2 photographs of nominee.

(iii) Entry form is to be submitted by the news channel separately for each nomination for the best news reader award along with above requirements.

(iv) A declaration on a stamp paper of Rs. 20/- in prescribed proforma (enclosed).

39. The Entry Forms and other material and all correspondence should be addressed to :-

**The Managing Director**

Andhra Pradesh State Film Television and

Theatre Development Corporation Ltd.

10-2-1, FDC Complex,

A.C. Guards, Hyderabad - 500 028.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టి.వి. చిత్ర నంది బహుమతులు

## ఈ క్రింది కేటగిరీలకు బహుమతులు ఇవ్వడమవుతుంది

### ఎ) టెలి చిత్రాలు

| | | | |
|---|---|---|---|
| 1. ప్రథమ ఉత్తమ చలనచిత్రం | : | ఎ) | నిర్మాతకు రూ. 30,000/- నగదు బహుమతి, బంగారు నంది, ప్రశంసాపత్రం. |
| | | బి) | దర్శకునికి రూ. 15,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం |
| 2. ద్వితీయ ఉత్తమ టెలిచిత్రం | : | ఎ) | నిర్మాతకు రూ. 20,000/- నగదు బహుమతి, వెండి నంది, ప్రశంసాపత్రం. |
| | | బి) | దర్శకునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం |

### బి) టి.వి. ఫీచర్స్

| | | | |
|---|---|---|---|
| 3. ప్రథమ ఉత్తమ టి.వి. ఫీచర్ | : | ఎ) | నిర్మాతకు రూ.30,000/- నగదు బహుమతి, బంగారు నంది, ప్రశంసాపత్రం. |
| | | బి) | దర్శకునికి రూ.15,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం |
| 4. ద్వితీయ ఉత్తమ టి.వి. ఫీచర్ | : | ఎ) | నిర్మాతకు రూ.20,000/- నగదు బహుమతి, వెండి నంది, ప్రశంసాపత్రం. |
| | | బి) | దర్శకునికి రూ.10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |

### సి) టి.వి. మెగా సీరియల్స్

| | | | |
|---|---|---|---|
| 5. ప్రథమ ఉత్తమ టి.వి. మెగా సీరియల్ | : | ఎ) | నిర్మాతకు రూ.30,000/- నగదు బహుమతి, బంగారు నంది, ప్రశంసాపత్రం. |
| 6. ద్వితీయ ఉత్తమ టి.వి. మెగా సీరియల్ | : | బి) | దర్శకునికి రూ.15,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |

### డి) టి.వి. డైలీ సీరియల్స్

| | | | |
|---|---|---|---|
| 7. ప్రథమ ఉత్తమ టి.వి. డైలీ సీరియల్ | : | ఎ) | నిర్మాతకు రూ.30,000/- నగదు బహుమతి, బంగారు నంది, ప్రశంసాపత్రం. |
| | | బి) | దర్శకునికి రూ.15,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 8. ద్వితీయ ఉత్తమ టి.వి. డైలీ సీరియల్ | : | ఎ) | నిర్మాతకు రూ. 20,000/- నగదు బహుమతి, వెండి నంది, ప్రశంసాపత్రం. |
| | | బి) | దర్శకునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |

### ఇ) బాలల టి.వి. చిత్రాలు

| | | | |
|---|---|---|---|
| 9. ప్రథమ ఉత్తమ బాలల టి.వి. చిత్రం | : | ఎ) | నిర్మాతకు రూ. 30,000/- నగదు బహుమతి, బంగారు నంది, ప్రశంసాపత్రం. |

# ANDHRA PRADESH STATE NANDI T.V. FILM AWARDS

**Awards will be given in the following categories :**

**(A) TELE FILMS**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | First Best Tele Film | : | (a) | Golden Nandi with a cash prize of Rs. 30,000/- and Commendation Certificate to the Producer. |
| | | | (b) | Copper Nandi with a cash prize of Rs. 15,000/- and Commendation Certificate to the Director. |
| 2. | Second Best Tele Film | : | (a) | Silver Nandi with a cash prize of Rs. 20,000 and Commendation Certificate to the Producer. |
| | | | (b) | Copper Nandi with a cash prize of Rs. 10,000/- and Commendation Certificate to the Director. |

**(B) T.V. FEATURES**

| | | | | |
|---|---|---|---|---|
| 3. | First Best T.V. Feature | : | (a) | Golden Nandi with a cash prize of Rs. 30,000 and Commendation Certificate to the Producer. |
| | | | (b) | Copper Nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Director. |
| 4. | Second Best T.V. Feature | : | (a) | Silver Nandi, with a cash prize of Rs. 20,000 and Commendation Certificate to the Producer. |
| | | | (b) | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Director. |

**(C) T.V. MEGA SERIALS**

| | | | | |
|---|---|---|---|---|
| 5. | First Best T.V. Mega Serial | : | (a) | Golden Nandi with a cash prize of Rs. 30,000 and Commendation Certificate to the Producer. |
| | | | (b) | Copper Nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Director |
| 6. | Second Best T.V. Mega Serial | : | (a) | Silver Nandi with a cash prize of Rs. 20,000 and Commendation Certificate to the Producer. |
| | | | (b) | Copper nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Director. |

**(D) T.V. DAILY SERIALS**

| | | | | |
|---|---|---|---|---|
| 7. | First Best T.V. Daily Serial | : | (a) | Golden Nandi with a cash prize of Rs. 30,000 and Commendation Certificate to the Producer. |
| | | | (b) | Copper Nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Director. |
| 8. | Second Best T.V. Daily Serial | : | (a) | Silver Nandi with a cash prize of Rs. 20,000 and Commendation Certificate to the Producer. |
| | | | (b) | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Director. |

**(E) T.V. CHILDREN'S FILMS**

| | | | | |
|---|---|---|---|---|
| 9. | First Best T.V. Children's Film | : | (a) | Golden Nandi with a cash prize of Rs. 30,000 and Commendation Certificate to the Producer. |
| | | | (b) | Copper Nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Director. |

10. ద్వితీయ ఉత్తమ బాలల టి.వి. చిత్రం : ఎ) నిర్మాతకు రూ.20,000/- నగదు బహుమతి, వెండి నంది, ప్రశంసాపత్రం.
బి) దర్శకునికి రూ.10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం.

**ఎఫ్) టి.వి. డాక్యుమెంటరీ చిత్రాలు**

11. ప్రథమ ఉత్తమ టి.వి డాక్యుంమెంటరీ చిత్రం : ఎ) నిర్మాతకు రూ. 20,000/- నగదు బహుమతి, బంగారు నంది, ప్రశంసాపత్రం.
బి) దర్శకునికి రూ.15,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం.

12) ద్వితీయ ఉత్తమ టి.వి. డాక్యుమెంటరీ చిత్రం : ఎ) నిర్మాతకు రూ.15,000/- నగదు బహుమతి, వెండి నంది, ప్రశంసాపత్రం.
బి) దర్శకునికి రూ.10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం .

**జి) సామాజిక సంబంధిత టి.వి. చిత్రాలు**

13. ప్రథమ ఉత్తమ సామాజికి సంబంధిత టి.వి చిత్రం : ఎ) నిర్మాతకు రూ. 20,000/- నగదు బహుమతి, బంగారు నంది, ప్రశంసాపత్రం.
బి) దర్శకునికి రూ. 15,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం.

14. ద్వితీయ ఉత్తమ సామాజిక సంబంధిత టి.వి. చిత్రం : ఎ) నిర్మాతకు రూ. 15,000/- నగదు బహుమతి, వెండి నంది, ప్రశంసాపత్రం.
బి) దర్శకునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం.

**హెచ్) విద్యా విషయక టి.వి. చిత్రాలు**

15. ప్రథమ ఉత్తమ విద్యా విషయక టి.వి చిత్రం : ఎ) నిర్మాతకు రూ. 20,000/- నగదు బహుమతి, బంగారు నంది, ప్రశంసాపత్రం.
బి) దర్శకునికి రూ. 15,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం.

16. ద్వితీయ ఉత్తమ విద్యా విషయక టి.వి. చిత్రం : ఎ) నిర్మాతకు రూ. 15,000/- నగదు బహుమతి, వెండి నంది, ప్రశంసాపత్రం.
బి) దర్శకునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం.

**టి.వి. చిత్రాల అన్ని విభాగాలలో నటీనటులకు, సాంకేతిక నిపుణులకు వ్యక్తిగత బహుమతులు**

17. ఉత్తమ దర్శకుడు : దర్శకునికి రూ. 15,000/- నగదు బహుమతి, వెండి నంది, ప్రశంసాపత్రం.

18. ఉత్తమ నటునికి అచ్యుత్ అవార్డు : నటునికి రూ. 15,000/- నగదు బహుమతి, వెండి నంది, ప్రశంసాపత్రం

19. ఉత్తమ నటి : నటికి రూ. 15,000/- నగదు బహుమతి, వెండి నంది, ప్రశంసాపత్రం

| | | | |
|---|---|---|---|
| 10. | Second Best T.V. Children's Film : | (a) | Silver Nandi with a cash prize of Rs. 20,000 and Commendation Certificate to the Producer. |
| | | (b) | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Director. |
| **(F)** | **T.V. DOCUMENTARY FILMS** | | |
| 11. | Film Best T.V. Documentary Film : | (a) | Golden Nandi with a cash prize of Rs. 20,000 and Commendation Certificate to the Producer. |
| | | (b) | Copper Nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Director. |
| | Second Best T.V.Documentary Film : | (a) | Silver nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Producer. |
| | | (b) | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Director. |
| **(G)** | **T.V. SOCIALLY RELAVENT FILMS** | | |
| 13. | First Best T.V. Socially Relevant Film : | (a) | Golden Nandi with a cash prize of Rs. 20,000 and Commendation Certificate to the Producer. |
| | | (b) | Copper Nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Director. |
| 14. | Second Best T.V. Socially Relevent Film : | (a) | Silver Nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Producer. |
| | | (b) | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Director. |
| **(H)** | **T.V. EDUCATIONAL FILMS** | | |
| 15. | First Best T.V. Educational Film : | (a) | Golden Nandi with a cash prize of Rs. 20,000 and Commendation Certificate to the Producer. |
| | | (b) | Copper Nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Director. |
| 16. | Second Best T.V.Educational Film : | (a) | Silver Nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Producer. |
| | | (b) | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Director. |

## Individual Awards will be given for the T.V. Films in all categories

| | | |
|---|---|---|
| 17. | Best Director : | Silver Nandi, with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Director. |
| 18. | Achyuth Award for Best Leading Actor : | Silver Nandi with a cash prize of Rs. 15,000/- and Commendation Certificate to the Leading Actor |
| 19. | Best Leading Actress : | Silver Nandi with a cash prize of Rs. 15,000 and Commendation Certificate to the Leading Actress. |

| | | |
|---|---|---|
| 20. ఉత్తమ సహాయ నటుడు | : | సహాయ నటునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 21. ఉత్తమ సహాయ నటి | : | సహాయ నటికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 22. ఉత్తమ హాస్య నటుడు | : | హాస్య నటునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, పశంసాపత్రం. |
| 23. ఉత్తమ హాస్య నటి | : | హాస్య నటికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 24. ఉత్తమ ప్రతినాయకుడు | : | ప్రతినాయకునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 25. ఉత్తమ బాలనటుడు | : | బాలనటునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 26. ఉత్తమ బాలనటి | : | బాలనటికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం |
| 27. ఉత్తమ మొదటి చిత్ర దర్శకుడు | : | దర్శకునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం |
| 28. ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత | : | స్క్రీన్‌ప్లే రచయితకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 29. ఉత్తమ కథా రచయిత | : | కథా రచయితకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 30. ఉత్తమ మాటల రచయిత | : | మాటల రచయితకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం |
| 31. ఉత్తమ పాటల రచయిత | : | పాటల రచయితకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 32. ఉత్తమ ఛాయగ్రాహకుడు | : | ఛాయగ్రాహకునకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 33. ఉత్తమ సంగీత దర్శకుడు | : | సంగీత దర్శకునకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 34. ఉత్తమ నేపథ్య గాయకుడు | : | నేపథ్య గాయకునకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 35. ఉత్తమ నేపథ్య గాయని | : | నేపథ్య గాయనికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 36. ఉత్తమ ఎడిటరు | : | ఎడిటర్‌కు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 37. ఉత్తమ కళాదర్శకుడు | : | కళాదర్శకునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 38. ఉత్తమ మేల్ యాంకర్ | : | మేల్ యాంకర్‌కు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 39. ఉత్తమ ఫిమేల్ యాంకర్ | : | ఫిమేల్ యాంకర్‌కు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |

| | | | |
|---|---|---|---|
| 20. | Best Supporting Actor | : | Copper nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Supporting Actor |
| 21. | Best Supporting Actress | : | Copper nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Supporting Actress |
| 22. | Best Comedian Actor | : | Copper Nandi with a Cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Comedian Actor |
| 23. | Best Comedian Actress | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Comedian Actress |
| 24. | Best Villain | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Villain. |
| 25. | Best Child Actor | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Child Actor |
| 26. | Best Child Actress | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Child Actress |
| 27. | Best First Film of a Director | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Director |
| 28. | Best Screenplay Writer | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Screenplay writer |
| 29. | Best Story Writer | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Story writer |
| 30. | Best Dialogue Writer | : | Copper nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Dialogue Writer |
| 31. | Best Lyric Writer | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Lyric Writer |
| 32. | Best Cinematographer | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Cinematographer |
| 33. | Best Music Director | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Music Director |
| 34. | Best Male Playback Singer | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Male Playback Singer |
| 35. | Best Female Playback Singer | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Female Playback Singer |
| 36. | Best Editor | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Editor |
| 37. | Best Art Director | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Art Director |
| 38. | Best Male Anchor | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Male Anchor |
| 39. | Best Female Anchor | : | Copper nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Female Anchor |

| | | |
|---|---|---|
| 40. ఉత్తమ అనువాద కళాకారుడు | : | అనువాద కళాకారునికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 41. ఉత్తమ అనువాద కళాకారిణి | : | అనువాద కళాకారిణికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం. |
| 42. ఉత్తమ శబ్దగ్రాహకుడు | : | శబ్దగ్రాహకునకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం |
| 43. ఉత్తమ వస్త్రాలంకరణ | : | వస్త్రాలంకరుడికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం |
| 44. ఉత్తమ రూపశిల్పి | : | రూపశిల్పికి రూ. 10,000/- నగదు బహుమతి, తామ్ర నంది, ప్రశంసాపత్రం |
| 45. ఉత్తమ గ్రాఫిక్స్ | : | గ్రాఫిక్స్ రూపకర్తకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్రనంది, ప్రశంసాపత్రం |
| 46. ప్రత్యేక జ్యూరీ బహుమతులు | : | ఎ) రూ. 10,000/-ల నగదు బహుమతి, తామ్రనంది, ప్రశంసాపత్రం<br>బి) రూ. 10,000/-ల నగదు బహుమతి, తామ్రనంది, ప్రశంసాపత్రం<br>సి) రూ. 10,000/-ల నగదు బహుమతి, తామ్రనంది, ప్రశంసాపత్రం |
| 47. ఉత్తమ మేల్ న్యూస్ రీడర్ | : | న్యూస్ రీడర్‌నకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్రనంది, ప్రశంసాపత్రం |
| 48. ఉత్తమ ఫిమేల్ న్యూస్ రీడర్ | : | న్యూస్ రీడర్‌నకు రూ. 10,000/- నగదు బహుమతి, తామ్రనంది, ప్రశంసాపత్రం |

| | | | |
|---|---|---|---|
| 40. | Best Male Dubbing Artiste | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Male Dubbing Artiste |
| 41. | Best Female Dubbing Artiste | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Female Dubbing Artiste |
| 42. | Best Audiographer | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Audiographer |
| 43. | Best Costume Designer | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Costume Designer |
| 44. | Best Make-up Artiste | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Make-up Artiste |
| 45. | Best Graphics | : | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate to the Graphics Creator. |
| 46. | Special Jury Awards | (a) | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate |
| | | (b) | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate |
| | | (c) | Copper Nandi with a cash prize of Rs. 10,000 and Commendation Certificate |
| 47. | Best Male News Reader Award | : | Copper Nandi with a cash price of 10,000/- and Commendation Certificate to the News Reader. |
| 48. | Best Female News Reader Award | : | Copper Nandi with a cash price of 10,000/- and Commendation Certificate to the News Reader. |